ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
ఆదివారం | 11 | మే | 2025 | పేజీలు: 3

## ఆదిలాబాద్ జిల్లాలో పత్తి విత్తనాలు సిద్ధం

### జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ స్వామి

ఆదిలాబాద్ బ్యూరో మే 10, (ప్రజా జ్యోతి) జిల్లా రైతులకు సరిపడా జిల్లా లో ని అన్ని విత్తన దుఖానా లలో పత్తి విత్తనాలు సిద్ధం గా ఉన్నాయని,10-05-2025 న ఆదిలాబాద్ జిల్లాలో 263 వి త్తన దుకాణాలలో 854600 ప త్తి విత్తన సంచులు వివిధ కం పెనీలకి చెందిన హైబ్రిడ్స్ అన్ని మండలాలో అందుబాటులో ఉన్నాయని, రైతులు తమ స మీప డీలర్ వద్ద విధిగా రసీదు పొంది విత్తనాలను కొనుగోలు చేయాలని కోరారు. అదేవిధం గా రసీదు విత్తన సంచి పంట కాలం పూర్తి అయ్యేవరకు భద్ర పర్చగలరని విన్నపం

# దేశ సైనికులకు మద్దతుగా ఆదిలాబాద్‌లో తిరంగా ర్యాలీ



### జైహింద్ జై భారత్ నినాదా లతో మార్మోగిన పట్టణం

### పాకిస్తాన్ రోహింగ్యాలు వెళ్లి పోవాలని హెచ్చరిక

### ర్యాలీని ఉద్దేశించి ప్రసంగించిన ఎంపీ జీ నగేష్

**ఆదిలాబాద్ బ్యూరో మే 10, (ప్రజా జ్యోతి)** తీవ్రవాదులను ప్రోత్సహించి దేశంపై కుట్రపూరితంగా దాడు నిర్వహించడానికి ప్రయత్నించి న పాకిస్తాన్ కుట్రలను భారత్ ప్రభుత్వం భారత సైన్యం తిప్పి కొట్టిందని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ అన్నారు. పాకిస్తా న్ ఉగ్రవాదులను అంత మొం దించేందుకు మన దేశ సైన్యం పోరాటానికి శనివారం అదిలా బాద్ లో సైనికులకు మద్దతు గా తిరంగా ర్యాలీ నిర్వహిం చారు. ఈ ర్యాలీ వినాయ క్ చౌక్, గాంధీ చౌక్, అంబేడ్కర్ చౌక్ నేతాజీ చౌక్ మీదుగా వి నాయక్ చౌక్ వరకు తిరంగా యాత్ర లో భాగంగా ఆదిలాబా ద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తో కలిసి పట్టణంలోని వేలాది మంది పౌరులతో కలిసి తిరం గా యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం పి మాట్లాడు తూ మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం పాకిస్థాన్ కొ టలకు మట్టి కరిపించిందని, ఈ దేశంలో ఉన్న రోహింగ్యా లు, పాకిస్తానీ యులు వెంటనే దేశం విడిచి వెళ్లిపోవాలని హె చ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు, మం డల నాయకులు పట్టణ పౌరు లు తదితరులు పాల్గొన్నారు.







## ఆపరేషన్ సింధూర్‌కు పూర్తి మద్దతు

### భారత సార్వభౌమత్వాన్ని సవాలు చేస్తే ఊరుకోబోమన్న మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి




3

## జిల్లా వ్యాప్తంగా స్క్రాప్ దుకాణాలపై ఆకస్మిక దాడులు

భారీ ఎత్తున లభ్యమైన
రాగి, వాహనాలు, మోటర్లు
35 బృందాలతో జిల్లాలోని 10 మండలాలలో
ఒకే కాలంలో దాడి
జిల్లాలో 13 స్క్రాప్ దుకాణాల వద్ద దొంగతనం
కాబడ్డ అను మానాస్పదంగా ఉన్న
వస్తువు ల స్వాధీనం
రాగి, వాహనాలు, పితలం, బ్యాటరీలు, గ్యాస్
సిలిండర్లు, ఐరన్ వైర్లు, తదితర దొంగత నం
చేయబడ్డ వస్తువులు స్వాధీనం
లభ్యమైన షాపుల యజమా నులపై ఆయా
పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదు,అరెస్ట్
దొంగ వస్తువులను కొన్నా, కొన డానికి
ప్రయత్నించిన వారిపై కేసులు
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్




2




## అపరిచిత కాల్స్ ద్వారా
# మోసపోయిన వ్యాపారి

**మందమర్రి, మే 10 (ప్రజాజ్యోతి):** మందమర్రి పట్టణంలో 96,482 రూపాయలు మోసపోయిన ఘటన చోటుచేసుకుంది. పట్టణ ఎస్సై రాజశేఖర్ తెలిపిన వివరాల మేరకు పట్టణంలోని వ్యాపారికి బుధవారం గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ ద్వారా సిమెంట్ రేకులు కావాలని గురువారం డెలివరీ చేయాలని అన్నారు. మరసటి రోజు ఫోన్ చేసి రేకులు అమౌంట్ పంపుతాము అని వాట్సాప్ ద్వారా క్యూ ఆర్ కోడ్ పంపి ఒక రూపాయి పంపమనడంతో సదరు వ్యాపారి పంపినట్లు వెంటనే రెండు రూపాయలు తిరిగి వ్యాపారికి వచ్చినట్లు తెలిపారు. అలాగే మరో రెండు మూడు లింకులు పంపి వాటిని ఓపెన్ చేయమని చెప్పడంతో ఓపెన్ చేసినా అనంతరం తన అకౌంట్ నుండి డబ్బులు పోయినట్టు గురించిన వ్యాపారి సైబర్ క్రైమ్ 1930 నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేసినట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు.



# భారత జవాన్‌కి సింధూరం దిద్దిన బిజెపి నాయకులు

**బెల్లంపల్లి, మే 10(ప్రజాజ్యోతి)** జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో భారత జవాన్ గా విధులు నిర్వహిస్తున్న తాండూర్ మండల నివాసి పుప్పాల లక్ష్మణ్ ఇటీవల సెలవుల నిమిత్తం ఇంటికి వచ్చి మరల అత్యవసర పరిస్థితుల్లో భారత ఆర్మీ పిలుపుమేరకు విధుల్లో చేరడానికి జమ్మూ కాశ్మీర్ వెళుతున్న సైనికుడిని సింధూరం దిద్ది పూలమాల,శాలువాతో వారి నివాసం వద్ద బిజెపి నాయకులు ఘనంగా సన్మానించారు.పాకిస్తాన్ ఉగ్రమూకల అంతం కొరకు భారత ఆర్మీ నిరంతరంగా కృషి చేస్తుందని జవాన్ ల పాత్ర కీలకమని అన్నారు.భారత ఆర్మీకి దేశ పౌరులంతా కూడా అండగా నిలబడాలని కోరారు భారత ఆర్మీ జవాన్ ల కుటుంబానికి బిజెపి అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి,జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు,జిల్లా కార్యవర్గ సభ్యులు విజయ్ కుమార్, సీనియర్ నాయకులు తుకారం మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కుమార్,కోమండ్ల శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు పుప్పాల మోహన్, మురళి,శోభన్,బానేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా స్క్రాప్ దుకాణాలపై ఆకస్మిక దాడులు

**ఆదిలాబాద్ బ్యూరో మే 10, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లాలో అసాంఘి క కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలనే ఉద్దేశంతో జిల్లాలు ఏకకాలంలో 35 బృం దాల చేత పది మండలాలలో స్క్రాప్ దుకాణాలపై మూకు మ్మడిగా దాడి చేసి తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ మాట్లాడుతూ దొంగత నం కాబడ్డ వస్తువులను స్క్రా ప్ దుకాణాలు ఎలాంటి పరిస్థి తుల్లోనూ కొనవద్దని కొన్న వా రిపై చట్టపరమైన కేసులు న మోదు చేయబడతాయని హె చ్చరించారు. ఆదిలాబాద్ వన్ టౌన్, టూ టౌన్, మావల, బేల, ఇంద్రవెల్లి, ఇచ్చోడ, గుడిహ త్నూర్, నేరడిగొండ నార్నూర్ బోథ్ లలో ఏకకాలంలో స్క్రాప్ దుకాణాలలో జిల్లా పోలీసు బృందాలు తనిఖీలు నిర్వహిం చడం జరిగిందని తెలిపారు. 13 స్క్రాప్ దుకాణాల వద్ద పలు వస్తువులు లభ్యమైనట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. లభ్య మైన షాపులపై ఆయా పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. దొంగ లించిబడ్డ సరుకును వస్తువు లను, వాహనాలను రాగి లాం టి లోహాలను కొన్న వారిపై కఠి న చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



లభ్యమైన షాపుల, కొన్న వ స్తువుల
విరఫీక్ స్క్రాప్ షాప్, సిసి రఫెన్సింగ్ వైర్ బండిల్స్ %-% 4 జాలి ఫెన్సింగ్ వైర్ బండిల్ 1రాగి %-% 20 కిలోలు
పిత్తళం %-% 5 కిలోలు
గ్యాస్ సిలిండర్లు %- 3
%సబ్ మెర్సిబుల్ మోటార్లు %- 1
%జియో ఫైబర్ పిప్ లు - 48
కరెంట్ సర్వీస్ వైర్ - 5 మీటర్స్
మోటార్స్ - 3
2) ఇస్సాక్, నివాసం: పంజేషా
రాగి వైర్ %-% 8 కిలోలు
బైక్ ఇంజిన్లు %- 1
%గ్యాస్ సిలిండర్ %- 2
3) మొహమ్మద్ ఫయాజ్ , నివాసం: తీర్పెల్లి
గ్యాస్ సిలిండర్లు %- 2
%2 హెచ్‌పి మోటార్లు %- 2
%సబ్మర్సిబుల్ మోటార్లు %- 5
% రాగి %-% 3 కిలోలు
ఎలక్ట్రానిక్ వైర్ %-% 20 మీటర్లు
బైక్ ఇంజిన్ %- 1
4) రియాజ్, నివాసం: హమీద్‌పుర
రాగి వైర్ %-% 69 కిలోలు
5) సమీర్
రాగి - 60 కిలోలు
సబ్ మెర్సిబుల్ - 2

మావలా పోలీస్ స్టేషన్
1) సయ్యద్ బాబు, నివాసం: ఆర్జీఐఎంఎస్ ఎదురుగా
రాగి వైర్ %-% 3 కిలో అల్యూమినియం %-% 1.6 కిలోలు
2) మహమ్మద్ ఫాజిలోడిన్‌ఏషఫీ, నివాసం: పిట్టలవాడ.
అల్యూమినియం బ్యాగ్ %-% 60 కె జి

ఆదిలాబాద్ %××% టౌన్
గోరే, నివాసం: ఖుర్షీద్‌నగర్
అర్ధ హెచ్‌పి మోటార్ %-% 1సబ్మర్సిబుల్ వైర్ %-% 50 మీటర్లు
సర్వీస్ వైర్ %-% 60 మీటర్లు

బేలా పోలీస్ స్టేషన్
1) అఫ్రాజ్ బటియా
రాగి %-% 100 కిలోలు
మోటార్లు %- 4
%స్క్రాప్ %దీఅనివం - 3

ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్
1) కరణ్ %ం/శీ% రాజేందర్
బైక్ %- 3
%ఆటో - 1,
ఆటో ఇంజన్ - 1

ఇచ్చోడ పోలీస్ స్టేషన్
1) ముజ్జు
బైక్స్ %- 2
%ఇన్వర్టర్ %- 1
%పెద్ద బ్యాటరీలు %- 2
%రాగి %-% 28 కిలోలు

2) షబ్బీర్ ఖాన్
బైక్స్ %- 2

గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్

1) సత్పురే ప్రమోద్
హెచ్‌పి మోటార్లు %- 3
జూఖ - 1

నేరడిగొండ పోలీస్ స్టేషన్
1) షేక్ యునూస్
బైక్స్ %- 1

# న్యాయవాదులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### క్రమశిక్షణ ఉంటేనే వృత్తిలో విజయం

### శిక్షణ తరగతుల్లో ఆదిలాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకరరావు

**బెల్లంపల్లి, మే 10(ప్రజాజ్యోతి)** దేశంలో, న్యాయవ్యవస్థలో రోజూ అనేక కొత్త చట్టాలు వస్తున్నాయని, వాటి పట్ల న్యాయవాదులు పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలి అని, అలా ఉంటేనే వృత్తిలో విజయం సాధించడం జరుగుతుందని, న్యాయవాదులకు క్రమ శిక్షణ కూడా చాలా ముఖ్యం అని ఆదిలాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకరరావు అన్నారు. మంచిర్యాలలోనీ సుచిత్ర ఇన్ హెూటల్లో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈరోజు, రేపు రెండు రోజులు శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి న్యాయవాదికి క్రమ శిక్షణ ముఖ్యం అన్నారు. చట్టాలపై అవగాహన లేకుండా వృత్తిలో విజయం సాధించలేరనీ తెలిపారు. బెంచ్ అండ్ బార్ రిలేషన్ నేర్చుకోవాలని అన్నారు. సామాజిక బాధ్యతతో న్యాయవాదులు కక్షిదారులకు న్యాయం చేయాలని అన్నారు. ఈ తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు, బార్ కౌన్సిల్ సభ్యులు కొల్లి సత్యనారాయణ అధ్యక్షత వహించగా, ఐలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పార్థసారథి, రాష్ట్ర కమిటీ సభ్యులు కొయ్యల ఏమాజి, జాడి తిరుపతి, రాష్ట్ర కార్యదర్శి శైలజ, వేణుగోపాల్ రావు, రమేష్ మక్కడ్, ఎం. శ్రీనివాస్, మంచిర్యాల బార్ అసోసియేషన్



అధ్యక్షుడు జగన్, కార్యదర్శి మురళి, సీనియర్ న్యాయవాదులు రాజన్న, చిట్ల రమేష్, రాజేష్ గౌడ్, రవీందర్ రావు, రవీందర్, భుజంగరావు, గంగయ్య, వివిధ జిల్లాల నుండి 400 మంది న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐని సత్కరించిన బీజేపీ నాయకులు

**సిరికొండ** సిరికొండ మండలంలో కొత్తగా వచ్చిన టువంటి ఎస్ఐని బిజె పి పార్టీ మండల అధ్యక్షుడు మరియు బిజెపి కార్యకర్తలు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బోయిన్ వాడ్ అమోల్. ఎక్స్ ఎంపీపీ అమృత రావు. కో ఆప్షన్ నెంబర్ మాణిక్ రావు. భగవాన్.నాగరావ్. గంగాధర్.బండూ సుదామ్.తదితరులు పాల్గొన్నారు.





## పాక్‌ది మళ్లీ
# అదే వక్రబుద్ధి

### కాల్పుల విరమణ అంగీకరించిన
### గంటల వ్యవధిలోనే దాడులు

న్యూఢిల్లీ మే: కుక్క తోక వంకర అన్నట్లు.. పాకిస్తాన్ తన వక్రబుద్ధిని మరోసారి ప్రదర్శించింది. కాల్పుల విరమణను ఉల్లంఘించి.. సరిహద్దుల్లో దాడులకు తెగబడుతోంది. కాల్పుల విరమణ అంగీకారం తెలిపిన కొన్ని గంటల వ్యవధిలోనే.. పాక్ డ్రోన్లు.. జమ్మూ కాశ్మీర్‌లోని పలు ప్రాంతాలపై దాడులు చేయడం ఇప్పుడు తీవ్ర ఉద్రిక్తతకు దారి తీస్తోంది. మొదట కాల్పుల విరమణ కోసం పాకిస్తాన్ అధికారులే భారత్‌కు ఫోన్ చేయగా.. ఇప్పుడు చీకటి పడగానే మళ్లీ దాడులకు దిగడం సంచలనంగా మారింది. గత కొన్ని రోజులుగా రాత్రి అయితే చాలు.. పాకిస్తాన్ నుంచి డ్రోన్లు, క్షిపణులు భారత్ వైపు దూసుకువస్తూనే ఉన్నాయి. భారత్‌లోని పౌరులు, వైమానిక స్థావరాలు, నివాస ప్రాంతాలు, స్కూళ్లు, కాలేజీలు, ఆస్పత్రులే లక్ష్యంగా పాక్ సైన్యం టర్కీ డ్రోన్లతో విరుచుకుపడుతుండగా.. భారత్ సైన్యం వాటిని ఎక్కడికక్కడ అడ్డుకుంటూనే ఉంది. రష్యా నుంచి దిగుమతి చేసుకున్న ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌తో పాక్ డ్రోన్లను పటాపంచలు చేస్తోంది. ఈ క్రమంలోనే ఇవాళ తమ దేశ మధ్యవర్తిత్వంతో భారత్, పాకిస్తాన్ దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఆ తర్వాత రెండు దేశాలు కూడా ఆ విషయాన్ని ధృవీకరించాయి. ఈ క్రమంలోనే భారత్-పాకిస్తాన్ మధ్య తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన కొద్దిసేపట్లోనే ఆ దేశం తన బుద్ధిని చూపించింది. ఒప్పందాన్ని ఉల్లంఘించి మరీ అంతర్జాతీయ సరిహద్దు సమీపంలో ఈ దాడులు జరిపినట్లు తెలుస్తోంది. అఖ్నూర్, రాజౌరి, ఆర్‌ఎస్ పురా సెక్టార్‌లలో ఈ దాడులు జరిగినట్లు సమాచారం. జమ్మూ కాశ్మీర్‌లోని రాజౌరి సెక్టార్‌లో పాకిస్తాన్ డ్రోన్ కనింపించడం తీవ్ర కలకలం రేపుతోంది. మరోవైపు.. ఉత్తర కాశ్మీర్‌లోని బారాముల్లాలో పేలుళ్ల శబ్దాలు వినిపించినట్లు స్థానికులు చెప్పారు. ఇక సరిహద్దుల్లో అలర్ట్ అయిన భారత భద్రతా దళాలు ఒక పాక్ డ్రోన్‌ను కూల్చివేసినట్లు తెలుస్తోందియి. జమ్ములోని పలన్వాలా సెక్టార్‌లోని నియంత్రణ రేఖ వెంబడి పాకిస్తాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి.. కాల్పులకు తెగబడుతోంది. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ తర్వాత రెండు దేశాల మధ్య కొన్ని రోజులుగా తీవ్ర ఉద్రిక్తతలకు ఇవాళ తెరపడింది అనుకునే లోపే పాక్ ఇలాంటి దుశ్చర్యకు దిగడం రెండు దేశాల మధ్య ఘర్షణను మరింత తీవ్రతరం చేసినట్లయింది. ఇక పాకిస్తాన్ ఒప్పందాన్ని ఉల్లంఘించి మరీ జరుపుతున్న దాడులను.. భారత సైన్యం సైతం ధీటుగా తిప్పికొడుతోంది.

# మహిళను లైంగిక వేదింపులకు గురి చేసిన వ్యక్తి అరెస్ట్

### వ్యక్తిని విజిలెన్స్‌కి పట్టించాడని కక్ష సాధింపు
### చర్యల్లో భాగంగానే మహిళను వేధింపులకు గురి చేసిన వ్యక్తి
### ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో విచారణ
### ఒకటో పట్టణ సీఐ బి సునీల్ కుమార్




**ఆదిలాబాద్ టౌన్ మే 10,(ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ పట్టణానికి చెంది న మహిళ బంధువులు పంజా బ్ లో నివసిస్తున్నారు. కొన్ని అవసరాలు నిమిత్తం అమృత్స ర్ కు చెందిన ఒక అసిస్టెంట్ ట్రె జరర్ మునీష్ కుమార్ అనే వ్యక్తిని సంప్రదించగా, అసిస్టెం ట్ ట్రెజరర్ నిరాకరించిన కార ణంగా అతనిని మహిళ తరపు బంధువులు విజిలెన్స్ అధికా రులకు పట్టించడం జరిగింది. ఈ కారణంగా వారిపై కక్షసా ధింపు చర్యల్లో భాగంగా ముని ష్ కుమార్ అనే నిందితుడు ఆదిలాబాద్ కు చెందిన మహి ళపై ఫేక్ ఫేస్బుక్ ఐడి ని క్రియే ట్ చేసి ఫేస్బుక్ లో మహిళ యొక్క చిత్రాలను మార్ఫింగ్ చేసి, ఫేస్బుక్ నందు ఉంచి లైం గిక వేధింపులకు గురి చేయ డం జరిగిందని తెలిపారు. ఈ కారణంగా ఆదిలాబాద్ సైబర్ క్రైమ్ బృందం సహకారంతో, ఆదిలాబాద్ ఒకటో పట్టణ పో లీస్ స్టేషన్ సిబ్బంది నిందితు న్ని గుర్తించి అమృత్సర్ నుండి ఆదిలాబాద్ కు తీసుకువచ్చి ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయ డం జరిగిందని తెలిపారు. నిం దితుడు అసిస్టెంట్ ట్రెజరర్ మునిష్ కుమార్ పై క్రైం నం 41/2025 యు/సెక్ 75 బి ఎన్ ఎస్, సెక్ 66డి ఐటి యా క్ట్. తో కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. మహిళ పై లైంగిక వేధింపులకు గురి చే సినందున నిందితున్ని పట్టుకొ ని అరెస్టు చేసినట్లు తెలిపారు.

## సరిహద్దులో సమరం
# భారతీయ బిడ్డల సింధూరం





బోథ్, మే 10 (ప్రజా జ్యోతి)

భారత మహిళల సింధూరం తుడ్చిన అభాగ్యులరా
మూడు అక్షరాల సింధూరమే మా త్రివిధ దళాలు
సరిహద్దుల్లో సమరం నా భారతావని పోరులో గెలిచే వీరుడా!
నీ చివరి ఊపిరి దేశం కోసమే కంటి నిండా కునుకు లేకుండా కాపు కాసే ఓ సైనికుడా!
శత్రు దేశానికి ధీటుగా వెళ్ళే ఓ దీరుడా!
ఉగ్ర మూకల్ని మట్టుపెట్టే ముద్దుబిడ్డా!
ఓ నా భారత నవ జవానులారా
తిరంగతో,త్రికరణ శుద్ధితో,త్రివిధ దళాల సైనికుల పెదవుల్లో మెదిలే ఓ మంత్రమే జన గణ మన జాతీయ గీతం బిన్న సంస్కృతుల సమాహారం మన సైనికుల కుటుంబం.
సరిహద్దుల్లో పహరా కాస్తు హద్దులు దాటిన శత్రువులను హతమారుస్తూ
ఉన్న ఊరిని కన్న వారిని వదిలి వెళ్తూ
దేశ రక్షణలో కష్ట నష్టాలను భరిస్తూ
నిత్యం తుపాకీ మోతలతో జీవిస్తు ఉగ్రదాడుల్లో ప్రాణాలను సైతం త్యాగం చేసే ఓ దేశ సేవకుడివి నువ్వు.
ఓ సైనికుడా నీకు ఉత్సవమంటే శత్రువుని మట్టుపెట్టి రక్తతిలకాన్ని నుదుటనలంకరించుకోవడం.
ఓ సైనికుడా నీ వరకు విరామమంటే భారతమాత ఒడిలో శాశ్వత నిద్రపోవడమే.
దేశాన్ని నీ ప్రాణంతో రక్షించే సైనికుడా అలుపెరుగని పోరాటం చేసిన దీరుడా
మా ఉనికి కోసం పాటుపడే దేశ రక్షకుడివి ఓ సైనికుడా-

పాముల వంశీ కృష రచయిత
గ్రామం.ధన్నూర్ (బి) జిల్లా:ఆదిలాబాద్




# ఆపరేషన్ సింధూర్‌కు పూర్తి మద్దతు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి , మే10 ,( ప్రజాజ్యోతి ).** దేశ సార్వభౌమత్వాన్ని కించపరిచే ఏ విధమైన కుట్రకూ తాము భయపడేది లేదని ఆపరేషన్ సింధూర్ రూపంలో భారత సైన్యం గట్టిగా బదులిచ్చిందని మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. నిర్మల్ పట్టణం కేంద్రంలోని శాస్త్రి నగర్ లో తన క్యాంపు కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో పాల్గొన్న ఆయన, భారత సార్వభౌమత్వం మా ఊపిరి అని ఆ ఊపిరిని తాకే శత్రు శక్తుల ప్రయత్నానికి మా సమాధానమే ఆపరేషన్ సింధూర్ అని అన్నారు. దేశ భద్రత కోసం తామెప్పుడు ఏకతాటిపై ఉంటామని కులాలు, మతాలు, ప్రాంతాలు, భాషలు, రాజకీయాలన్నీ పక్కనపెట్టి దేశ రక్షణ కోసం ఏకం అవుతాం అని పేర్కొన్నారు. భారత ఆర్మీ సాహసానికి వందనం చేస్తూ, దేశాన్ని గర్వపడేలా చేసిన సైనికుల ధైర్యసాహసాలకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. దేశంలో శాంతిని భంగపరిచే ముష్కర మూకలకు తగిన శిక్ష తప్పదని అల్లోల హెచ్చరించారు.